ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు

- నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు
- త్వరలో పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు
- తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాజీవ్ చౌక్ నుంచి తడకమళ్ల చౌరస్తా వరకు విస్తరణలో భాగంగా నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ప్రధాన కేంద్రంగా రాజీవ్ చౌక్ వద్ద నాలుగు రోడ్ల కూడలి ఉంది. ఒకవైపు నల్లగొండ రోడ్డు కాగా మరో వైపు ఖమ్మం రోడ్డు, సాగర్ రోడ్డుతో పాటు షాబునగర్‌కు వెళ్లే రహదారి, అయితే నల్లగొండ రోడ్డు వాహనాలు, పాదాచారులకు వెళ్లాలంటే చాలా ఇరుకు ఉండేది. త్వరలోనే ఈ ప్రాంత కష్టాలు తీరనున్నాయి. వర్షం వచ్చిందంటే మోకాళ్ల లోతు ఈ రోడ్డులో నీళ్లు నిల్చుండేవి. అయితే రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే ఈ కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉంటే మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న కట్టడాలను అధికారులు కూల్చివేస్తున్నారు. అయితే కొంతమంది యజమానులు సహకరిస్తుండగా మరికొంతమంది కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. మున్సిపల్ అధికారుల మాత్రం ఎన్ని అడ్డంకులు వచ్చినా కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. అయితే కొంత మంది మాత్రం నోటీసులు ఇవ్వకుండా భవనాలు ఎలా కూల్చివేస్తారని అధికారులను నిలదీస్తున్నారు. నోటీసులు ఇవ్వడంతో పాటు ఇప్పటికే రోడ్డు విస్తరణకు మార్కింగ్‌లను కూడా వేయడం జరిగిందని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. మరికొంత మంది రెండు మూడు రోజుల పాటు సమయం ఇవ్వాలని కోరుతున్నారు.


రాజీవ్ చౌక్ వద్ద నిర్మాణాల కూల్చివేత

రాజీవ్ చౌక్ వరకు ఆరువరుసల రోడ్డు

రామచంద్రాగూడెం వై జంక్షన్ నుంచి రాజీవ్ చౌక్ వరకు జాతీయ రహదారుల శాఖ చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా రాజీవ్ చౌక్ వరకు మున్సిపల్ నిధుల కింద ఆరు వరసల రోడ్డు విస్తరణ ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆరువరసలరోడ్డులో ఒక్కోక్క వైపు 10.5 మీటర్ల వెడల్పులో విస్తరణ పనులను చేపడుతున్నారు. అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా సైకిల్ ట్రాక్ నిర్మాణం కూడా చేపడుతున్నారు. ఈ రోడ్డులో రెండుకు ఇరువైపులా మధ్యలో 1.5 మీటర్ల విస్తీరణంలో డివైడర్‌ను నిర్మించనున్నారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారమే కూల్చివేతలు



నల్లగొండ రోడ్డులో మాస్టర్ ప్లాన్ ప్రకారమే నిర్మాణాల కూల్చివేతలు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ముందుగా జనవరిలో నోటీసులు ఇవ్వగా మరోసారి పది రోజుల కిందట నోటీసులు ఇచ్చి కూల్చివేశాం. కొంత మంది కోర్టులో కేసులు వేయగా మాస్టర్ ప్లాన్ ప్రకారం అనుకులంగా తీర్పు రావడంతో రోడ్లపై ఉన్న ఆక్రమ నిర్మాణాల కూల్చివేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వేగవంతంగా పనులు కొసాగుతున్నాయి. త్వరలోనే పూర్తి అయ్యే అవకాశం ఉంది.

\- రవీందర్‌సాగర్,
మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

వేసవిలో నీటి ఎద్దడి నివారించాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని దేవరకొండ నియోజకవర్గ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఈఎన్‌సీ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో ఈఎన్‌సీ కృపారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోకవర్గ పరిధిలోని ప్రతి ఆవాసానికి తాగునీరు అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రభుత్వం ఇంటింటికి అందిస్తున్న తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో తాగనీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, దేవరకొండ మున్సిపల్ చైర్మన్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

బ్రాహ్మణ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో దేవరకొండ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన శోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పురోహితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోవిందు యాదవ్, భాస్కరశర్మ, వైద్యుల కృష్ణమూర్తి,రవిప్రసాద్,సురభి కృష్ణమూర్తిశర్మ, అజయ్‌శర్మ, చంద్రశేఖర్ శర్మ, వంశీకృష్ణ, గాదె గిరిధర్‌రావు, వెంకటేవ్వర్లు, గణేష్, నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మాడుగులపల్లి : కోడి పిల్లల పెంపకంపై ఆసక్తిగల వారు సబ్సిడీ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల పశువైద్యాధికారి పల్ల వి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి ప్రభుత్వం 33యూనిట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. యూనిట్ ధర రూ.1850 ఉండగా ప్రభుత్వం రూ.1250 సబ్సిడీ చెల్లిస్తుందని తెలిపారు. దారిద్రరేఖకు దిగువన ఉన్నవారు అర్హులని, ఆసక్తి ఉన్న వారు రూ. 600 జిల్లా పశువైద్యాధికారి పేరున డీడీ తీసి మండల పశు వైద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

రేషన్ డీలర్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గుర్రంపోడు : గుర్రంపోడు మండలంలో కలకలం సృష్టించిన నకిలీ రేషన్ కార్డుల వ్యవహారంలో రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట బీసీ యువజన సంఘం అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులు, మండల అధ్యక్షుడు పామనగుండ్ల లాలయ్య గౌడ్‌లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్‌లు కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలునాయక్, ప్రభుత్వ వైద్యాధికారి ఉపేందర్, నిపున్, జిలకరకుంట తండ సర్పంచ్ పకీరానాయక్, మొల్కచర్ల సర్పంచ్ శ్రీనివాస్‌లతో పాటు ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

ఓడీఎఫ్ ప్లస్‌పై సర్పంచ్‌లకు శిక్షణ

నిడమనూరు : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఓడీఎఫ్ ప్లస్, ఓడీఎఫ్ సుస్థిరతపై మూడు రోజుల శిక్షణా శిబిరాన్ని ఎంపీపీ బొల్లం జయమ్మసోమవారం ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య ప్రణాళిక ఎలా రూపొందించాలి, బహిరంగ మలమూత్ర విసర్జనరహిత గ్రామాలుగా ఎలా తీర్చిదిద్దాలి అనే దానిపై నిపుణులు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, స్వచ్ఛ భారత్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్, నర్సింహాచారి, మహినుద్దీన్, ఎంపీఓ రామలింగయ్య, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3 వరకు పోషణ్ పక్వాడ నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఏప్రిల్ 3వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని ఐసీడీఎస్ సీడీపీఓ మమత కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో షెడ్యూల్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా 0 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలకు కిశోర బాలికలకు, గర్భిణులు, బాలింతలకు రక్తహీనత గురించి వివరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. ఇదే విషయంపై అవగాహనతో పాటు ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో కూడా వర్క్‌షాపులను నిర్వహించాలన్నారు.

టూ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ నరసింహారావు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ టూ టౌన్ సీఐ గా ఏ.నరసింహారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐలు ఇతర పోలీస సిబ్బందితో సమన్వయం చేసుకుని అందుబాటులో ఉంటానని చెప్పారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

నల్లగొండ టౌన్: తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన పాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గోపి వర్ధంతి సందర్భంగా సోమవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. పరిపూర్ణాచారి, సత్తయ్య, మురళీధర్, నర్సిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, సుందరయ్య, పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్

మిర్యాలగూడ టౌన్ : బ్యాంకర్లు లబ్ధిదారులను గుర్తించి ఏ విధంగా రుణాలు ఇస్తున్నారో అదే రీతిలో రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి వ్యాపార అభివృద్ధిని చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్ అన్నారు. సోమవారం పట్టణంలోని రైతు వేదికలో మెప్మా విభాగం ద్వారా యువతీ, యువకులు ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి చేసుకున్న దరఖాస్తులను బ్యాంకర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీకి ఆయా కార్పొరేషన్ల ద్వారా 55 యూనిట్లు మంజూరు అయితే వీటికి 898దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. వీరిలో ఈ ఇంటర్వ్యూలకు 480మంది లబ్ధిదారులు హాజరయ్యారన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీకి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 35యూనిట్లు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 19యూనిట్లు, వికలాంగుల కార్పొరేషన్ 1 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ పోతేపాక బక్కయ్య, సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీఎల్ఆర్పీ పార్వతీలతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు ఉన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం


నిరసన దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ : నిరుద్యోగుల జీవితాలతో చెలగాటామడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్క రోజు నిరసన దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి దేవరకొండలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఎంఏ సిరాజ్‌ఖాన్, దూదిపాళ్ల వేణుధర్‌రెడ్డి, నాయకులు జాలె నర్సింహారెడ్డి, ఎండీ యూనూస్, కిన్నెర హరికృష్ణ, ఉమేర్, బత్తుల అమర్, లక్పతినాయక్, వెంకటయ్య, అశోక్ గౌడ్, పున్న నారాయణ, ప్రసాద్, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

హాలియా : ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో అనుముల మండలంలోని పేరూర్ గ్రామానికి చెందిన షేక్ బాబాకు మంజూరైన రూ31వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారుడికి పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్ ఉన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

కేంద్ర మంత్రికి వినతి


కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న లింగం గౌడ్

మిర్యాలగూడ టౌన్ : బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని హైదరాబాద్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్రం బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, జాతీయ స్థాయిలో బీసీ సంక్షేమంకు ప్రత్యేక ప్యాకేజి ద్వారా అభివృద్ధికి నిధులను విడుదల చేయాలని, బీసీలకు బడ్జెట్‌లో 50 వేల కోట్లు కేటాయించాలని మంత్రిని విన్నవించారు. అదే విధంగా జన గణనలో బీసీల కులగణనను చేపట్టాలని, బీసీలకు చట్టసభల్లో 50శాతం జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఇతర వర్గాల మాదిరిగానే బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ రంగాల్లో 27శాతం నుంచి 50శాతం వరకు పెంచాలని కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతి పత్రాంలో లింగం గౌడ్ కోరారు.

ఇంటి వద్దకు రాములోరి తలంబ్రాలు

మిర్యాలగూడ టౌన్ : భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి వెళ్లని భక్తులకు ఇంటి వద్దకే స్వామివారి కల్యాణ మహోత్సవం తలంబ్రాలు వస్తాయని మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని లాజిస్టిక్ కేంద్రంలో బుకింగ్ చేసుకున్న వారికి ఆర్టీసీ డీఎం రశీదులను అందించి మాట్లాడారు. స్వామివారి కల్యాణానికి వెళ్లలేని భక్తులకు తలంబ్రాలను పంపిణీ చేసేందుకు ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రంలో బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రంలో రూ.116చెల్లించి వారి పేర్లు, వివరాలు నమోదు చేయించుకుంటే స్వామివారి కల్యాణం అనంతరం తలంబ్రాలు ఇంటి వద్దకే వస్తాయని, భక్తులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సంధ్యారాణి, డిపో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పరంగి నాగేశ్వర్‌రావు, సీహెచ్ ఎన్ రావు, వెంగల్‌రెడ్డి, సోమయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బుకింగ్ రశీదులు అందజేస్తున్న ఆర్టీసీ డీఎం

రేషన్ పంపిణీకి గడువు పొడిగింపు

డిండి : ఉగాది పండుగను పురస్కరించుకొని ఈనెల 22తేదీ వరకు రేషన్ బియ్యం తీసుకోవచ్చునని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ వినియోగదారులకు సూచించారు. మండలంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు సోమవారం మండల కేంద్రంలో ఆయన పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులను రేషన్ డీలర్లు, ఇతర వ్యాపారస్తులకు రేషన్ సరుకులను అమ్ముకోవడం మానుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి రేషన్ సరుకులను కొనుగోలు చేసిన రేషన్ డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

మిర్యాలగూడ టౌన్ : టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలకు కారణమైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడంతో పాటు ఈ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ప్రబారీ గోగినేని లచ్చిరెడ్డి, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద బీజేపీ, ఆ పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు హన్మంతరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధన కార్యదర్శి రమేష్, సీనియర్ నాయకులు సైదులు, రామచంద్రారెడ్డి, సీతారాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మదన్‌మోహన్, గిరి, సత్యప్రసాద్, విద్యాసాగర్, అభి, జానకిరాంరెడ్డి, సాంబమూర్తి, శ్యాం, సరిత, శేఖర్, గోపినాథ్, అంతయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఆశాలత, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్: ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీఎస్‌పీఎస్సీ)కి సంబంధించి పేపర్ లీకేజీ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ నాయకులు కళ్యాణ్‌నాయక్, లాలూనాయక్, గుండాల అంజయ్య, వస్కుల సుధాకర్, గాజుల మురళి, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, కంచర్ల కిరణ్, పద్మ, ఉప్పల వెంకటేష్, సొనగంటి రవి, చండీశ్వర్, గణేష్, సైదులు, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలున్నారు.

సాయుధ పోరాట యోధుడు ఠానునాయక్

హాలియా: తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధుడు ఠానునాయక్ అని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో 73వ వర్ధంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఠాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఠాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రమావత్ నరేష్ నాయక్, నాయకులు దత్తునాయక్, నెహ్రూనాయక్, కుమార్ నాయక్, ఉన్నారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మాడుగులపల్లి : మండలంలోని కల్వెలపాలెంలో సోమవారం నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో జనచైతన్య యాత్ర ప్రచార వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదల సొమ్ము వారికి దోచిపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అంబానీ, అదానీల సొత్తుగా మార్చిందని ఆక్షేపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీకర్, నాగమణి, మల్లారెడ్డి, చారి, భిక్షం, లింగరాజు. సైదమ్మ, అనూష, లక్ష్మి పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారిని జి అర్చన ఏఈఓ నరేశ్‌తో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని అర్చన మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం అగ్గి తెగులు, సుడి దోమ ఉధృతిని గుర్తించినట్లు తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లజోల్ 120 గ్రాములు ఎకరానికి, సుడి దోమ నివారణకు పైమిట్రోజెన్ 120గ్రాములు ఎకరాకు కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామినాయక్, రవి తదితరులున్నారు.


పొలాలను పరిశీలిస్తున్న ఏఓ అర్చన

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేవరకొండ : దేవరకొండ మున్సిపాల్టీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నగర మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. సోమవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెత్త సేకరణలో భాగంగా మున్సిపల్ సిబ్బంది ఆయా వార్డులకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ఆయన సూచించారు. అంతేగాకుండా మహిళల హక్కులు, స్వచ్ఛత, బాల్య వివాహాలు వంటి వాటిపై ఆయన ఆర్పీలు, మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపాల్టీ పరిధిలోని ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో శానిటరీ అధికారి జాఫర్, జగమంతు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం


విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు అందజేస్తున్న దాత భానుప్రకాశ్‌రెడ్డి

వేములపల్లి : మండలంలోని సల్కునూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త భానుప్రకాశ్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థులందరికీ రూ.15వేల విలువ చేసే స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిళ్లు, మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకెపాక రాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అంకెపాక శిరీష, ప్రధానోపాధ్యాయుడు నగేష్ నాయక్, ఉపాధ్యాయులు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఎమ్మెల్సీ పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు : మండలంలోని ముకుందాపురంలో సోమవారం గంగమ్మ తల్లికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూజలు చేశారు. ఇటీవల గ్రామంలో బొడ్రాయి ఏర్పాటుతో పాటు గంగమ్మ తల్లి గుడిని నూతనంగా నిర్మించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్, రాం వెంకన్న, రామలింగయ్య, రాం నాగరాజు, కోటయ్య, నవీన్, శివ, గణేష్ పాల్గొన్నారు.

క్రీడలూ ముఖ్యమే : ఎంఈఓ

నిడమనూరు : విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన క్రీడాసామగ్రిని ఆయన పారరంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనుకుమార్, ఝాన్సీ, విజయ, స్వాతి, ఉమ, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలం శాఖాపురంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ బాలునాయక్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు.


క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంఈఓ

క్రీడల్లో గెలుపోటములు సహజం


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ బాబు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయినంతమాత్రాన నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం కృషి చేయాలని ఎస్ఐ పెద్దపంగ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తిరుమలగిరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఎస్ఐ బ్యాటింగ్ చేయగా ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్ రెడ్డి బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, పగడాల సైదులు, మల్లయ్య, పిట్టల కృష్ణ, శ్రీకాంత్, యాసిన్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల పాశంవారిగూడెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి డొంకల సత్యనారాయణ మండల కేంద్రంలోని కేజీబీవీలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, రంగుండ్ల గ్రామానికి చెందిన సందీప్ దేవరకొండ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో జి.శ్వేత, షకీల్ సుల్తానా, హిమబిందు, కృష్ణవేణి, పుష్పలత, పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

పెద్దవూర : శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె. నాగరాజు తెలిపారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లింలతో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ పరమేష్, సర్పంచ్ లింగయ్య, మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఎండీ. హైమద్అలీ, ఎండీ. హాజీ, జానీమియా, ఇబ్రహీం పాల్గొన్నారు.